2 ఒక్కఁడే దేవుఁడిందు
ఒక్క విశ్వాసము
ఒక్కటే జన్మ మిందు
ఒక్క కుటుంబము

ఒక్క ప్రసాద విందు
ఒకే సునామము
నిరీక్షణొక్క టిందు
నిరంత ప్రాప్తికే

3 అసత్య మార్గమంచు
అనేకుల్ నవ్వినన్
విభాగ మై శ్రమంబుల్
విశేష మొందినన్

సుభక్తుల్ వేదుచుంద్రు
అభయ కాంతికై
యీ నింద లెల్లఁ బోయె
ఆనంద నాటికై

4. కఠిన దుఃఖ బాధల్
కల్గిన నోర్చుచు
విభ వానంద ప్రాప్తి
లభింపఁ గోరుచు

ఆ స్వర్గ పంక్తిఁజేరి
యానంద మొందుచున్
యీ సంఘ మేసుఁ గూడి
విశ్రాంతి బొందును

– సామ్యూల్ జాన్ స్థాన్

అను: ఆల్‌ఫ్రెడ్ త్యాగరాజు పామర్

## 265 *Glorious Things of Thee are spoken*

1 దేవుని సీయోన్ పురమా!
శ్రేష్టమౌ పట్టణమా !
స్థావరంబైన పురమా !
దేవుని నివాసమా!

యుగముల శిలయైన
దేవుడే నీ పునాదీ!
శత్రువు జయించలేని
రక్షణ నీ దుర్గము.

2 కాంచుమా సజీవధారల్
శాశ్వత ప్రేమధారల్
నీదు పుత్రికా పుత్రులన్
తృప్తిపర్చు ధారలన్

అలసి సొలయకుండ
దాహమున్ దీర్చుధార
దాతయౌ దేవుని కృప
సర్వకాలంబు పారున్

3 కాంచుమా నీ యిండ్లమీద
అగ్ని మేఘంబుల్దిగె
ప్రభుని రాక సమయం
బని మహిమ దెల్ప!

ప్రార్థన ఫలంబులిచ్చి
మన్నా నిచ్చిన ప్రభు
సింహాసనాసీనుడై సు
నాదుస్తోత్రంబుల్ వినెన్

–జాన్ న్యూటన్

అను : పి.సి బెన్నో





# సంఘసేవకులు

## 266 నిజసేవకుని లక్షణములు

దావీదు కీర్తన 15

రా – ధీరశంకరాభరణము (చాయ : భజన చేయుచు) తా – ఆది

ఘన యెహోవా నీ గుడారం – బున నతిథియౌ వాడెవండు = తనర
నీ పరిశుద్ధ పర్వత – మున వసించెడు వాఁడెవండు ॥ఘన॥

1. వెలఁయగను యథార్థ వర్తన – గలిగి నీతి ననుసరించుచు = నెలమితో మనసార నిజము – పలుకు చుండువాఁడై సుమ్మ ॥ఘన॥

2. తనదు నాల్కతోఁగొండె మాడఁడు – తన సఖునకును గీడు చేయఁడు = తనదు పొరుగు వానిపై నిం–దలను మోపఁడించు కేనియు ॥ఘన॥

3. వానికిని నీచుం డసహ్యుడు – వాఁడు భక్తుల గౌరవించును = హాని కలిగిన నాతఁడును బ్ర – మాణ మాడియు మాట తప్పఁడు ॥ఘన॥

4. మరియు ద్రవ్యము – వడ్డి కీయఁడు – నిరపరాధినిఁ జెఱప లంచము = అరయఁ డిట్టులఁ జేయువాఁడే – ధర నెపుడు గదల్పఁబడఁడు ॥ఘన॥

5. జనక తనయ పావనాత్మకు – ఘన మహిమయు కల్గుఁగాక = ముని పిపుడు నెల్లప్పుడున్ యుగ – ములకుఁ గల్గునుగాక యామేన్ ॥జనక॥

–మల్లెల దావీదు

## 267 సువార్తికుల ఘనత

రా – కళ్యాణి తా – త్రిపుట

ఎంతో సుందరమైనవి – ధర గిరులపై – నెంతో యందమైనవి = సంత తంబుఁ బరమ – జనకు ప్రేమను దెల్ప – సంతస మందుచు – సరిగ బ్రకటన జేయ = అంతటను బనిఁ బూని ప్రభు న – త్యంతముగఁ బ్రక టించి వసుధ న–నంత మగు శుభవార్తఁ జాటెదు – వింత యగు బోధకుల పాదము ॥లెంతో॥